# తెలుగు / TELUGU

## (తప్పనిసరి) / (Compulsory)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు
*Time Allowed* : ***Three Hours***

గరిష్ఠ మార్కులు : **300**
*Maximum Marks* : ***300***

---

### ప్రశ్నపత్ర విశేష సూచనలు

**ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి :**

అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు / విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశింపబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచింపబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటించక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*All questions are to be attempted.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in* ***TELUGU (Telugu script)*** *unless otherwise directed in the question.*

*Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.*

*Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

Q1. **ఈ క్రింది అంశాలలో ఏదైనా ఒకదానిని గురించి సుమారు ఆరువందల (600) పదాలలో వ్యాసరచన చేయండి :** *100*

(a) వినియోగదారీ జీవనశైలి : పర్యావరణం

(b) చరవాణి (మొబైల్ ఫోను) వ్యసనం

(c) ఆన్‌లైన్ విద్య పరిమితులు

(d) ఉగ్రవాదం : ఒక సవాలు

Q2. **ఈ క్రింది గద్య భాగాన్ని శ్రద్ధగా చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను స్పష్టంగా వ్రాయండి :** *12×5=60*

రైతు పొలంలో పనిచేస్తున్నప్పుడు అతడు ఆహారధాన్యాలను, పరిశ్రమలకు కావలసిన ముడిసరుకును ఉత్పత్తి చేస్తాడు. మరమగ్గాల ద్వారా వస్త్ర మిల్లులలో ప్రత్తి వస్త్రరూపం దాల్చుతుంది. వాహనాలు సరుకులను ఒక చోటి నుంచి మరో చోటికి రవాణా చేస్తాయి. ఏ దేశంలో నైనా ఒక సంవత్సరంలో ఉత్పత్తి అయిన మొత్తం సరుకులు, సేవల మొత్తం విలువను స్థూల దేశీయోత్పత్తి అంటారు. మనం ఎగుమతుల ద్వారా ధనార్జన చేయడం దిగుమతులకు చెల్లించటం జరుగుతుంది. ఈ ప్రక్రియ ద్వారా మొత్తం ఆదాయం లాభ సాటిగా కాని అందుకు వ్యతిరేకంగా కాని లాభనష్టాలు రెండూ లేకుండా కాని ఉండేటట్లు చూసు కొంటాము. మనము పొందిన ఆదాయాన్ని కలిపినట్లైతే ఆ యేడాది మన దేశపు స్థూల ఉత్పత్తి ఎంతో తెలుస్తుంది.

స్థూల దేశీయోత్పత్తికి దోహదం చేసే కార్యకలాపాలన్నింటిని మనము ఆర్థిక కార్యకలాపాలని అంటాము. ఆర్థిక కార్య కలాపాలలో పాల్గొన్న వారందరిని ఉన్నత స్థాయి వారైనా, దిగువస్థాయి వారైనా అందరినీ శ్రామికులని అంటాము. వారిలో కొందరు అనారోగ్యం, శారీరక గాయాలు మొదలైన భౌతిక సమస్యల వల్ల, వాతావరణం, పండుగ పబ్బాలు, సామాజిక మత సంబంధమైన ఉత్సవాల వల్ల రాలేకపోయినా వారిని శ్రామికులుగా నే పరిగణిస్తారు. వివిధ ఉద్యోగాలలో నియమితులైన ప్రధాన కార్మికులకు తోడ్పడే తక్కిన వారిని కూడ శ్రామికులుగానే పరిగణిస్తారు. సాధారణంగా మనము చేసినపనికి గాను యజమాని నుంచి జీతాలను పొందే వారిని మాత్రమే కార్మికులని అంటాము. అయితే అది సరికాదు స్వయం ఉపాధిని కలిగినవారు కూడ శ్రామికులే.

భారత దేశంలో పని అన్నది బహుముఖీనమయింది. కొంతమందికి సంవత్సరమంతా పని దొరికితే మరి కొంతమందికి సంవత్సరంలో ఏ కొద్ది నెలలు మాత్రమో దొరుకుతుంది. దేశంలో ఉద్యోగుల సంఖ్యను గణించేటప్పుడు ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొంటున్నవారందరినీ ఉద్యోగులుగానే పరిగణించడం జరుగుతుంది. 2011-12 ఆర్థిక సంవత్సరంలో భారత దేశంలోని ఉద్యోగుల సంఖ్య 47.3 కోట్లని అంచనా వేయడం జరిగింది. దేశంలో అధిక సంఖ్యాక జనులు పల్లె ప్రాంతవాసులు కావడం వల్ల వీరి సంఖ్య పట్టణాలలోని శ్రామికుల నిష్పత్తి కంటె అధికంగా ఉంటుంది. ఈ 47.3 కోట్ల మంది శ్రామికులలో ముప్పాతికవంతు గ్రామీణులే.

భారతదేశంలోని శ్రామికులలో పురుషుల సంఖ్యయే అధికం. పల్లె ప్రాంతాలలోని శ్రామికులలో మూడవ వంతు మహిళలుకాగా, పట్టణాలలోని మహిళల సంఖ్య ఇరవై శాతం మాత్రమే ఉంటున్నది. పొలంపనులతోపాటు మహిళలు వంట చేయటం, నీటిని తోడి తేవటం, వంట చెరుకును సేకరించడం వంటి పనులను కూడ చేయక తప్పదు. వీరికి వేతనం ధన రూపంలో కాని ఆహార ధాన్యాల రూపంలోకాని లభించదు. చాల మంది మహిళలకు అసలు చెల్లింపులే ఉండవు. ఈ కారణం వల్ల మహిళను శ్రామికుల జాబితాలో పరిగణించడంలేదు. ఆర్థిక శాస్త్రవేత్తలు ఈ మహిళలను కూడ శ్రామికులుగా పరిగణించాలని కోరుతున్నారు.

(a) శ్రామికుడంటే ఎవరు ? 12

(b) స్థూల దేశీయోత్పత్తి అంటే ఏమిటి ? 12

(c) భారతదేశంలో ఉపాధి కల్పన స్థితి గతులు ఏమిటి ? 12

(d) ఏ మహిళలను శ్రామికులుగా పరిగణించటం లేదు ? 12

(e) భారదేశంలో శ్రామిక జనాభా నిష్పత్తి ఏమిటి ? 12

Q3. **ఈ క్రింది ప్రస్తావికను మీ సొంత మాటలలో మూడవ వంతు పరిమాణానికి కుదించండి. సంక్షేప రచనను మీ సొంత మాటలలో వ్రాయండి :** *60*

నాగరికత, సంస్కృతి అన్న పదాలు రెండూ ఎంత ఎక్కువ వినియోగంలో ఉన్నాయో, అంత తక్కువగా అర్థమౌతాయి. మానవ సమాజానికి అగ్నితో పరిచయం ఏర్పడక మునుపటి కాలాన్ని ఊహించండి. ఇప్పుడు ప్రతి ఇంటిలోనూ వంటకు నిప్పును వాడుతున్నారు. ప్రప్రథమంగా అగ్నిని రగుల్కొల్పటాన్ని కనుగొన్న వ్యక్తి గొప్ప ఆవిష్కర్త అయివుంటాడు. లేకుంటే మనుషులకు సూదీ దారంతో పరిచయం ఏర్పడని కాలాన్ని ఊహించండి. ఇనుపముక్కకు సూది రూపాన్నిచ్చిన మనిషి కూడా ఒక గొప్ప ఆవిష్కర్త అయివుంటాడు.

మనము ఈ రెండు ఉదాహరణలను పరిశీలిద్దాము. మొదటి ఉదాహరణలో రెండు విషయాలున్నాయి. ఒకటి : అగ్నిని రగుల్కొల్పటాన్ని కనుగొన్న వ్యక్తి యొక్క శక్తియుక్కులు. రెండు : అగ్ని యొక్క ఆవిష్కరణం. అలాగే, రెండవ ఉదాహరణ అయిన సూదీదారాల వినియోగాన్ని కనుగొనటంలోని శక్తియుక్తులు; రెండవది అసలు సూదినీ, దారాన్నీ కనుగొనటం. అగ్ని వినియోగాన్ని, సూదీదారాల వినియోగాన్ని ఆవిష్కరించిన వ్యక్తి యొక్క నేర్పు; అతని ఆ ఆవిష్కరణ ప్రయత్నం, ఆవిష్కరణకు దారిచూపిన స్ఫూర్తి మొదలైనవి ఏ ప్రాతిపదికపై రూపు దిద్దుకొన్నాయో, అదంతా ఆ వ్యక్తి యొక్క సంస్కృతి. ఆ సంస్కృతి మూలాన స్వప్రయోజనార్థమో, ఇతరుల ఉపయోగం కోసమో అతను దేనిని కనుగొన్నాడో – అదే నాగరికత.

సంస్కార వంతుడైన మానవునిచే ఒక నూతనావిష్కరణ జరిగినప్పటికీ అతని సంతతి వారు తమకు తెలియకుండానే ఆ ఆవిష్కరణలను వారసత్వంగా అందిపుచ్చుకొంటారు. ఎవరి మేధాశక్తి లేదా వివేకశీలిత అయితే ఒక నూతన సత్యాన్ని కనుగొన్నదో, అతనే నిజమైన సంస్కృతిపరుడు. అయితే అనుద్దేశపూర్వకం గానే ఆ వారసత్వాని పొందిన సంతతి వారు తమ పూర్వుల వలె నాగరికులు కావచ్చును గాని, వారిని సంస్కృతి నిర్మాతలు అనలేము. ఒక

ఆధునిక ఉదాహరణను తీసుకొందాము. న్యూటన్ మహాశయుడు గురుత్వాకర్షణ శక్తిని కనుగొన్నాడు. ఆయన ఒక సంస్కారశీలుడైన ఆవిష్కర్త. ఈ రోజు భౌతిక శాస్త్రాన్ని చదువుతున్న విద్యార్థికి గురుత్వాకర్షణ శక్తి మాత్రమే గాక న్యూటన్‌కు అపరిచితాలుగా ఉండిపోయిన అనేక ఇతర విషయాల పరిజ్ఞానం కూడా ఉంటున్నది. అంతమాత్రాన ఒక భౌతిక శాస్త్ర విద్యార్థిని మనము ఉన్నత నాగరికతా ప్రభావం కలిగినవాడని అనవచ్చునేమో గాని న్యూటన్ కంటె విద్యావ్యాసంగం చేత అధిక సంస్కారవంతుడని మాత్రం అనలేము.

అగ్నిని రగుల్కొల్పటాన్ని కనుగొనేందుకు ఆకలి ఒక ముఖ్యోద్దీపన కారణమైన ఉండవచ్చును కానీ సూదీదారాల వినియోగాన్ని కనుగొనటం వెనుక శీతోష్ణాల నుంచి రక్షించుకోవలసి రావటం, శరీరాన్ని అందంగా అలంకరించుకోవలసి రావటం ప్రధానకారణాలై ఉంటాయి. ఇప్పుడు పూర్తిగా కడుపు నిండి, శరీరాన్ని చక్కగా కప్పుకొన్న ఒక వ్యక్తిని ఊహించండి. రాత్రివేళ ఆరుబయట ఆకాశం క్రింద నడుము వాల్చి మిలమిల మెరుస్తున్న నక్షత్రాలను తిలకిస్తూ ఉన్నప్పుడు పైన కనబడుతున్న గగన పాత్రలోని మౌక్తిక రాశులను చూస్తున్నప్పుడు ఆ వింతకు కారణం ఏమిటని అతనికి నిద్రపట్టదు. కడుపు నింపుకోవటం, శరీరాచ్ఛాదనం వంటి కోరికలకు మాతృక సంస్కృతి ఒక్కటే కాదు. ఉదరపోషణ జరిగి శరీరాలంకరణ జరిగినంత మాత్రాన సంస్కృతి పారాయణుడైన వ్యక్తి నిర్వ్యాపారంగా కూర్చొని ఉండలేడు. బాహ్యావరణంలోని భౌతికశక్తులచే ప్రేరితుడై ఆత్మశక్తిని ఉద్దీపింపజేసికొన్న అటువంటి అత్యుత్తమ సంస్కారశీలుర ప్రభావంతో మన నాగరికతలోని అతిప్రధానాంశం రూపుదిద్దుకొంది. అంతే గాక కేవలం భౌతిక శక్తులకు లోనుగాక స్వాభావికమైన అంతఃప్రేరణతో ప్రకృతిశక్తుల కార్యకారణ సంబంధాన్ని గ్రహించిన మహర్షుల ఉపదేశం వల్ల కూడా మనకు అనేక విషయాలు తెలిశాయి. నిశిరాత్రివేళ నక్షత్రాలను దర్శించి నిద్రాముద్రను వీడిన ఆ మహర్షి ఈనాటి వైజ్ఞానికతకు ప్రథమావిష్కర్త అయిన ఒక మహాత్ముడు.

*(353 పదాలు)*

**Q4. ఈ క్రింది తెలుగు వచనాన్ని ఆంగ్లంలోనికి అనువదించండి : 20**

కాలం వెలకట్టలేనిది. వాస్తవానికి ప్రపంచంలో కాలానికి మాత్రమే పరిమితి ఉంటుంది. ఒకవేళ మీరు సంపదను కోల్పోయినట్లైతే తిరిగి దానిని సంపాదించుకోవచ్చు. ఒకవేళ మీరు ఇంటిని పోగొట్టుకొన్నా తిరిగి దానిని పొందవచ్చును. అయితే కాలాన్ని కోల్పోతే మాత్రం మీరు దానిని తిరిగి పొందలేరు.

జీవితంలో మనం ఏదైనా చేయాలన్నా, ఏదైనా సాధించాలన్నా కాలాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో తెలుసుకోవటం ఉత్తమ మార్గం. కాలాన్ని సక్రమంగా వినియోగించు కొంటే మనం సాధించదలచుకొన్న వాటిని నన్నింటిని సాధింపవచ్చును.

"కాలమే డబ్బు" అని చెప్పబడింది. అయితే ఈ మాట పూర్తిగా నిజం కాదు. అసలు నిజం ఏమిటంటే కాలం అన్నది కేవలం ఒక భావనాగమ్యమైన సంపద మాత్రమే. మీరు సమయాన్ని సక్రమంగా వినియోగించుకో గలిగితేనే ఐశ్వర్యాన్ని పొందగలరు. అలా కాక మీరు సమయాన్ని దుర్వినియోగపరిస్తే ధన సంపాదనకు అవకాశాలను కోల్పోతారు. ఎప్పుడైతే మీరు సమయపాలనలో జాగ్రత్త వహిస్తారో, అప్పుడే సమయ దుర్వినియోగాన్ని నిలిపివేస్తారు. మీరు సమయ సద్వినియోగ మార్గాల అన్వేషణను ఆరంభిస్తారు. తక్కువ సమయంలో ఎక్కువ పనిచేసే మార్గాలకోసం చూస్తుంటారు. వాస్తవంగా మీరు సమయపాలనను పాటించాలంటే కేవలం చైతన్యావస్థలోనే గాక అచేతనావస్థలో సైతం బుద్ధిని వినియోగింపగలగాలి. ఇదొక్కటే మీరు స్వల్పకాలంలో అధికప్రయోజనాన్ని సాధించేందుకు సరికొత్త మార్గాలను సూచింపగలుగుతుంది.

Q5. ఈ క్రింది ఖండికను ఇంగ్లీసు నుండి తెలుగులోకి అనువదించండి : *20*

We cannot deny the importance of games in life as games make a person sound in body and mind. Society expects of a person to fulfil all his duties, for which it is important for him to keep healthy. He may be very intelligent, but his intelligence is of no use if he is not healthy. In some ways, the human body is like a machine. If it is not made use of, it starts to work badly. People who are not fit grow weak; they become more prone to disease. Any form of game is useful, if it gives the body an opportunity to take regular physical exercise. Playing encourages the spirit of sportsmanship. It enables one to deal with life's problems in a wise and natural manner. The important thing in playing is not the winning or the losing, but the participation. We have to remember some other things about playing games. First, it is the physical exercise that is important for health, not the games themselves, and there are other ways of getting this. Is not India the home of yoga ? When we think of the phrase — a healthy mind in a healthy body — we should not forget that it is the mind which is mentioned first. And if we let games become the most important thing in our lives, then we undermine the importance of the mind.

Q6. (a) ఈ క్రింది వాటిని మీ సొంత వాక్యాలలో ప్రయోగించండి : *2×5=10*

(i) అడుగులకు మడుగు లొత్తటం *2*

(ii) తిలోదకాలు *2*

(iii) నీటిమీదిరాత *2*

(iv) తర్జనభర్జన *2*

(v) హేమాహేమాలు *2*

(b) ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి : 2×5=10

(i) గొడ్డలి 2

(ii) చెట్టు 2

(iii) కోరిక 2

(iv) కాండము 2

(v) ధరణి 2

(c) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థ పదాలను వ్రాయండి : 2×5=10

(i) తిరస్కారము 2

(ii) యశము 2

(iii) ఉచ్ఛ్వాసము 2

(iv) సమర్థనము 2

(v) ఎత్తు 2

(d) ఈ క్రింది పదాలలోని తప్పులను సరిచేయండి : 2×5=10

(i) విజ్ఞాపనము 2

(ii) జనార్ధనుడు 2

(iii) సీఘ్రము 2

(iv) నిర్వహన 2

(v) రాజ్యాబిషేకము 2